# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిన్నర్ సెక్రెటరీ కల్లేపల్లి సదానంద్**

**- మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్**



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జవహర్ నగర్, జూన్ 19 (ఆంధ్రప్రభ) :** త్యాగాలకు వారసుడు, ప్రజాస్వామ్య ప్రేమికుడు, జన గణన సేవకుడు, భావి భారత నాయకుడు రాహుల్ గాంధీ అని కల్లెపె ల్లి సదానంద్, శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తాలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సదానందం, జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాటసారులకు, వృద్ధులకు మితా యిలు, పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమైక్యత, రాజ్యాంగ పరిరక్షణ, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న యువ నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్న నాయకుడని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ఎల్లప్పుడూ రైతులు, కార్మికులు, యువత, మహిళల పక్షాన నిలబడి పోరాడుతున్నారని, ఆయన ఆశయాల స్ఫూర్తితోనే ఈరోజు సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కుతాడి సాయికుమార్, జమాల్పూర్ నవీన్ కుమార్, సీనియర్ నాయకులు అలిగిరి సుబ్రహ్మణ్యం, బింగి సతీష్ గౌడ్, మారగొని వెంకటేష్ గౌడ్, అబ్బగోని రాజు గౌడ్, పొలాస కిరణ్ కుమార్, గజ్వేల్ శంకర్, కృష్ణ గౌడ్, విజయ్, మహిళలు అనంతలక్ష్మి, మందుల రజిత గోపాల్, సరిత, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియుమహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గబ్బిలాలపేటలో ప్రభుత్వ పాఠశాల నిర్మించాలి

**- 6000 మంది సంతకాల సేకరణ**

**- కలెక్టర్‌కు జేఏసీ వినతి**



వినతి పత్రాన్ని అందజేస్తున్న జేఏసీ నాయకులు

**జవహర్ నగర్, జూన్ 19 (ఆంధ్రప్రభ) :** గబ్బిలాలపేటలో తక్షణమే ప్రభుత్వ పాఠశాల నిర్మించి పేద పిల్లలకు ఉచిత విద్య అందించాలని గబ్బిలాలపేట ప్రభుత్వ పాఠశాల పోరాట కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దాదాపు 6,000 మంది స్థానిక ప్రజల సంతకాలతో కూడిన వినతిపత్రంతో పాటు గతంలో నిర్వహించిన మానవహారం ఫోటోలను కలెక్టర్‌కు సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, గబ్బిలాలపేట పరిసర ప్రాంతాలలో ఆధార్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు లేని పిల్లలకు వాటిని జారీ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూస్తామని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ విద్య వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలోని పేదరికం, అసమానతల నిర్మూలనకు బలమైన పునాది అని పేర్కొన్నారు. పేద పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇక్కడ తక్షణమే ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ తోటపల్లి శంకర్, కో-కన్వీనర్ ఎ.నరసింహ గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్‌తో పాటు ఐ ఎఫ్‌టీయూ, బీఆర్ఎస్, టీయూసీఐ, పీడీఎస్‌యూ, చైతన్య మహిళా సంఘం, పీఓడబ్ల్యూ, గిరిజన తెలంగాణ సమైక్య, తెలంగాణ పౌర స్పందన వేదిక తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చలో డిండి చింతపల్లి అమరవీరుల స్మారక స్థూపం పోస్టర్ ఆవిష్కరణ



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

**జవహర్‌నగర్, జూన్ 19 (ఆంధ్రప్రభ) :** తెలంగాణ అమరవీరుల త్యాగాల స్మరణలో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా, వంగూర్ మండలం, డిండిచింతపల్లి గ్రామంలో జూన్ 21న నిర్వహించనున్న అమరవీరుల స్మారక స్థూప ఆవిష్కరణ, బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం జవహర్‌నగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని కీసర సర్కిల్ వద్ద బాబు జగ్జీవన్ రావ్, అంబేద్కర్ విగ్రహాల ఎదుట టీయూ జెవి ఖాజీపేట సింగర్ రాజేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమ కారులు మోసపోయారని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల ప్రకారం కేకే కమిటీ ద్వారా ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు జిల్లాలలో వలసలు, నిరుద్యోగం, ఆత్మహత్యల నివారణకు తాగు, సాగునీరు, విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు సన్వాల సుచరిత, మాజీ ప్రజాప్రతినిధులు దొంతగాని కోటేష్ గౌడ్, బింగి సతీష్ గౌడ్, సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ మహిళా నేత అనంతలక్ష్మి, బీఎస్పీ నేత బిర్రు యాకస్వామి, ఇష్టూ షేక్ షావలి, సీఎంఎస్ అల్లూరి సావిత్రి, పీఓడబ్ల్యూ పెర్క సునీత, కొన్నె వేణు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. సింగర్ రాజేష్ ఆలపించిన ఉద్యమ గీతాలు అలరించాయి.

**వికలాంగుల కాలనీలో ప్రచారం :**

జవహర్‌నగర్ వికలాంగుల కాలనీలో మైసయ్య అధ్యక్షతన మరో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ రషీద్ ద్రావిడ మాట్లాడుతూ తెలంగాణ స్వాభిమానం, ఆత్మగౌరవం కోసం పార్టీలకు, జెండాలకు అతీతంగా మరోసారి పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

## కౌన్సిలర్లకు సమాచారం లేకుండా బిల్ కలెక్టర్లను బదిలీ చేయడంపై ఫిర్యాదు



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

**శామీర్ పేట, జూన్ 19 (ఆంధ్రప్రభ) :** కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బిల్ కలెక్టర్లను బదిలీ చేయడంపై అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డికి కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మాలతీమాధవరెడ్డితో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు కమిషనర్ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు పత్రం అందజేశారు. కౌన్సిలర్లకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మున్సిపాలిటీలోని (19 మంది బిల్ కలెక్టర్లను బదిలీ చేయడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. బిల్ కలెక్టర్ల బదిలీలను తక్షణమే నిలిపివేసి, వాటికి గల కారణాలను తెలియజేయాలని వారు కోరారు. బిల్ కలెక్టర్లు స్థానిక ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగి ఉండే సిబ్బందిని ఒకేసారి బదిలీ చేయడం వల్ల మున్సిపల్ పరిపాలనపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. 19 మందిని బదిలీ చేసి, ఒక 9వ వార్డు బిల్ కలెక్టర్ అనిల్ రెడ్డిని మాత్రం బదిలీ చేయకుండా కొనసాగించడానికి గల కారణం ఏమిటని వారన్నారు. అలాగే వారందరినీ బదిలీ చేయడానికి గల కారణాలను ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని వారు కోరారు. అందరిని ఒకరుసారి బదిలీ చేయడం వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయని వారన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాలతీమాధవరెడ్డితో పాటు 11 మంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలి

**- ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి**



నిలిచిపోయే ప్రాంతాలను తనిఖీ చేస్తున్న కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

**కీసర, జూన్ 19 (ఆంధ్రప్రభ) :** ఘట్కేసర్ సర్కిల్ పరిధిలో శుక్రవారం ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యటించారు. ఘట్కేసర్ సర్కిల్‌లోని రాంపల్లి క్రాస్ రోడ్ వద్ద నీరు నిలిచిపోయే ప్రాంతాలను విస్తృతంగా తనిఖీ చేసి, కొనసాగుతున్న వర్షపునీటి నిర్వహణ పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆవుషాపూర్, పోచారంలోని అరుంధతి కాలని, హిమగిరి కాలని, ఎన్‌టీపీసీ ఎక్స్ రోడ్, స్వర్ణగిరి కాలని, జోడిమెట్ల ఎక్స్ రోడ్, ఘట్కేసర్‌లోని బుగ్గ నగర్ కల్వర్ట్ వద్ద నీరు నిలిచిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలను తనిఖీ చేసి, వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎ.వాణి రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరేష్ కుమార్, హైడ్రా జోనల్ ఇంచార్జ్ మోహన్ రావు, హెచ్ఎండీఏ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శివారెడ్డి, ఘట్కేసర్ సర్కిల్ అసిస్టెంట్ ఇంజనీర్ రవి కిరణ్ మరియు విశేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే చెట్లను విరివిరిగా పెంచాలి

**అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంటం శిరీషకృష్ణారెడ్డి**



మొక్కలు నాటుతున్న చైర్మన్ శిరీషకృష్ణారెడ్డి

**శామీర్ పేట, జూన్ 19 (ఆంధ్రప్రభ) :** భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే చెట్లను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంటం శిరీషకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ, హరితహారం లక్ష్యాల సాధనలో భాగంగా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అలియాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ కంటం శిరీషకృష్ణారెడ్డి వార్డు కౌన్సిల్ సభ్యులతో కలిసి మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని బాధ్యత ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో చేపట్టి హరిత వాతావరణం ఏర్పాటుకు కృషి చేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-06-2026న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942523025 | గనోజు బి చారి |
| 2 | జూబ్లీహిల్స్ | 103942523167 | అడబాల శ్రీనివాస్ |
| 3 | జూబ్లీహిల్స్ | 103942522941 | నాగవరం వి రావు |
| 4 | జూబ్లీహిల్స్ | 103942523109 | బద్దుల సుగుణ |
| 5 | జూబ్లీహిల్స్ | 103942523125 | దుబ్బోళ్ళ రేణయ్య |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్